# పంకావాలా

రచన:- శ్రీ దేవులపల్లి హనుమంతరావు

సూర్యుడికి అతికోపంగావుంది లోకంమీద. అది కారణంగా తన తీవ్రకిరణాలతో, తలలు బద్దలు కొడ్తున్నాడు. దినమంతా రెక్కాడితేగాని డొక్కా నిండని కార్మికులు, స్కూలుకి వెళ్ళకపోతే ఇంట్లో నాన్న యెక్కడ కాలపాశం వేస్తాడో అని భయపడ్తూ విధిలేకపోతూన్న విద్యార్థులు, ఆఫీసుకి ఆలస్యం అయితే, అధికారుల అదమాయింపుల బాధలకి తాళలేక, ఉద్యోగాలకి స్వస్తి చెప్పవలసి వస్తుందన్న భీతితో పోతూన్న గుమాస్తాలుతప్ప మరెవరూ రోడ్ మీద నడవటంలేదు.

తాసీల్దారు ఆఫీసులో కుర్చీమీద తండాగా కునుకుతున్నాడు. పంకావాలా అప్పయ్య యజమానినే అనుసరిస్తున్నాడు. అతని హస్తద్వయంమాత్రం పంకాత్రాళ్ళతో, తిరోగమన, పురోగమనాలు సాగిస్తూన్నాయి జయప్రదంగా. అప్పయ్య క్రమంగా కునికిపాట్ల స్టేజిదాటి నిద్రావస్థలోకి వస్తున్నాడు. వేసవి మండుటెండలోకూడా, మనకు విశ్రాంతి లేకుండా మనశక్తిని దోచుకుంటున్నాడు తాసిల్దారు అని పంకా ...ల్లి, మూల్గి, మందగమనం సాగించింది. పంకాగమనమే ఒక స్కేలుబద్ద యజమానికి అప్పయ్య చురుకుదనం కొల్వటానికి.


నిద్రచెడిన కోపంతో,... "ఒరేయ్! రాత్రి జాగరం చేసేవేమిరా?..." అని ఓంద్రపెట్టాడు తాసిల్దారు, తన క్రింది నల్లమచ్చను చూసుకొని గుర్రుమందగింజలా. అప్పయ్య ఉలుకుపడి, సద్దుకొని స్వహస్తాల వేగాన్ని వృద్ధిపరచేడు. అవునులే! కష్టపడేవాడు, సుఖపడేవారికి కష్టాలు రాకుండా, స్వసుఖాలకి నీళ్ళధార ఒదలవలసిందేలే!! సంఘవ్యవస్థ మారేవరకు మనగతి అంతేనోయి తమ్ముడూ అని, ఆ హంసగమన పంకా, హరిణగమన అయింది.

యజమాని తన్నెన్ని మాటలాడాడు. తన తండ్రైనా అలా అన్నాడా? ప్రతీకారంకోసం, నా దేహంలోని ప్రత్యణువూ పరితపిస్తోంది అని అనుకుంటూ మళ్ళీ పరధ్యాన్నంలోపడ్డాడు. మనబతుకే పరధ్యానమోయి అంది పంకా. తాసిల్దారుకి ఈతడవ బలే కోప మొచ్చింది. ముందు వెనకాలు చూడకుండా చేతికర్రతో అప్పయ్యచేతిని తాకించాడు. అప్పయ్య పరధ్యాన్నం మాయమయింది. దాంతోపాటు శాంతి కూడా మాయమయింది. మెరుపులా లేచేడు. యువక రక్తం ఉడుకులెత్తింది. ఆవేశంతో, ఆవేగంతో, పరాభవాగ్ని దహిస్తూవుంటే ముందుకురికేడు. విద్యుల్లతలా మెరిసింది, అమరజీవి తండ్రి, మహాహితోపదేశం. నాయనా, అధికారులతో నోరు కలియజేయకు. వారి దయకోసం చూడు. తండ్రిమీద భక్తి అప్పయ్యని, అడుగువెయ్యనియ్యలేదు ముందుకి.

ఇంటికొచ్చేడు. తల్లిముందు కూర్చొని భార్య ఏడ్పు సాగిస్తోంది. కారణము అడిగాడు మధ్యాహ్నమునుండి మాట్లాట్టం లేదన్నాది. తల్లిని జాగ్రత్తగా చూస్తూండమని చెప్పి అంగలార్చుకుంటూ డాక్టరు ఇంటికి పోయాడు. డాక్టరు డబ్బుముందు తరువాత మందు అన్నాడు. అప్పయ్య నిరాశతో కృంగిపోయాడు. యజమాని ఇచ్చిన జీతం ఆనాడే అఖరైంది. భార్య నగలకి, భార్యకి సంబంధము తెగి ఎన్నాళ్లో అయింది. కర్తవ్యశూన్యుడై ఇంటిముఖము పట్టేడు.

భార్య ప్రోత్సాహము మూలాన తప్పేలాలుకొన్ని తాకట్టులోయుంచి డాక్టరుచేతిలో డబ్బుపోసేడు. డాక్టరువచ్చి భయములేదని ఇంజక్షను ఇచ్చి, పక్షవాతం అన్నాడు. ఎంతకాలము పడుతుందో చెప్పలేము ఇంజక్షన్లు కొనుక్కోవాలని చెప్పేడు. చిత్రం! అన్నాడు అప్పయ్య.

మరునాడు తల్లిని భార్య కప్పచెప్పి పంకా లాగటానికి పోయాడు. మధ్యాహ్నము రెండు అయింది. గాభరాపడుతూ తనపెళ్లాము రామి యెదురుగా వచ్చింది. అసంభవమైన విషయం సంభవం అయింది. తనభార్య ఆఫీసుకి రావడంతో. యిల్లు ఫర్లాంగు యెక్కువదూరం లేదుగనక అంత బాధ లేదు. కంగారుతో ఏం? అన్నాడు. తాసీల్దారు, తన తొందరపాటులో, పైటజారి తొంగిచూస్తున్న రామి సౌందర్యాన్ని క్రీగంట మునిపంటితో మీసం నొక్కుతూ చూస్తున్నాడు. అత్తకి ప్రమాదంగా వుంది. కళ్లు మిటకరిస్తూంది అని అంది. తాసీలు సెలవడిగి సరాసరి డాక్టరు దగ్గరకు పోయేడు. మొన్న ఫీజు కే దిక్కు లేదు, నడు, ముందు అన్నాడు క్రౌర్యంగా డాక్టరు. బ్రతిమాలాడు కాళ్ళవేళ్లా పడ్డాడు. ఇంటి కెళ్లిన తరువాత డబ్బంతా చెల్లించుకుంటా బాబూ


పయనీర్ వారి గగనవిజయం

మార్కెటులో విజయవంతంగా నాయకత్వం సంపాదించినవి

★

క్వాలిటీకి గ్యారంటీ!
ఎక్కువ కాలము మన్నును.
ధరలు సరసము

తయారు చేసినవారు :

ది పయనీర్ డ్రస్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కో.
[ప్రొప్రైటరు : ఎ. ఎన్. రామమూర్తి]
సేల్స్ డిపో: సరస్వతీ స్టోర్సు * 151, సౌత్ మాసివీధి, మధుర (S. I. Ry.)

అన్నాడు. "ఫ్యాన్" అన్నారు డాక్టరు సాహెబు కోపంగా. ఆత్మగౌరవంగల అప్పయ్య వెంటనే అడుగువేశాడు బయటికి.

తాసీల్దారువద్దకు పోయి ; బాబు మీరు కటాక్షించాలె అన్నాడు. తటుక్కున, తాసీల్దారుకో దురాలోచన మెదడులోంచి తొంగిచూచింది. ఇచ్చేముందు నీతో కొంచెం మాట్లాడాలి అన్నాడు. కరుణకలిగింది కదా అని వెంటనే లోపలికి బయల్దేరేడు. తాసీలు, బెదరుచూపులతో, అదురుగుండెలతో మాట వణకిస్తూ మెల్లగా, బెదరుగా, ఎంత డబ్బైన ఇస్తాను 'రా...మి...తో...ఏమంటావ్ ?' అని మెరిగాడు. అప్పయ్య ముఖం కందగడ్డ జేవురించింది. కళ్లు కెంపుల్లా తయారయినయి. అసహ్యంతో, ఆవేశంతో, ఆ గాడిదమీదికి సింహంలా వురికేడు. పాపం! తాసీలు కావలసిన బహుమతులు అందుకొని దొడ్డిగుమ్మం పట్టాడు. తండ్రి హితోపదేశమా ? కాదు ! కాదు !! ముమ్మాటికీ కాదు !!! ఛాందసు మూఢనమ్మకం !!!! ? జ్ఞాపకాన్కివచ్చినా లెక్క చెయ్యలేదు.

కావాలి, డబ్బు. వడ్డీల ధర్మయ్య గుమ్మం తొక్కాడు. నీ యిల్లు స్వాధీన తనఖా, అన్నాడు. ఊ! అన్నాడు అప్పయ్య.

---

## కుట్టుపని స్వబోధిని

కోట్లు, ట్రౌజర్లు, షర్టులు, జాకెట్లు కత్తిరించి కుట్టు కొత్తపద్ధతులు డ్రాయింగులలో గలదు. స్త్రీలు, పురుషులు, బాలికలు యీగ్రంథము చూచి సులభముగా నభ్యసించతగినది. ప్రతి దర్జీవారికిని ముఖ్యముగా చేతిలో వుండవలసిన పుస్తకము. ధర అ. 10.

మహారాజ పుస్తకశాల,

12, అరుణాచల మొదలివీధి, 18, బీటు, మద్రాసు.

---

డబ్బుతో, డాక్టరుతో, యింటికొచ్చాడు. డాక్టరు ఏదో మందు ఇంజక్షను ఇచ్చి అవసరమైతే పిలవండి అని పోయాడు. ఒక గండం గడిచింది అని తృప్తిపడ్డాడు.

ఇంక యిల్లు తనదికాదు. అద్దెయిల్లు అయిపోయింది. ఉద్యోగం సంపాదించి యిల్లు స్వంతం చేసుకోవాలి అనుకున్నాడు. అప్పుతెచ్చిన డబ్బు, మందులకీ, డాక్టరుకీ, తిండికీ అయిపోతూంది. మళ్ళీ ఎక్కడైనా పంకావాలాగానయినా తయారవాలి అని బయల్దేరేడు. పంకావున్న ప్రతియింటికి పోయి, పంకావాలా, కావాలా? బాబూఅని. ధనమదాంధుల గుడ్డిలోకం తాసీలుని తన్నావనే అన్నారుగాని తన్నడాన్కిగల కారణం తెల్సుకోలేరు. తెల్సుకున్నా తెలియనట్టు నటించారు.

ఏగుమ్మం ఎక్కినా, తిరస్కారం, పరాభవం ఎదురయాయి.

ఇంటికొచ్చాడు ఆనాటికి. రెండురోజులు పూర్తిగా గడిచాయి. మూడోరోజు ప్రవేశించింది. తనతల్లికి ప్రమాదం హెచ్చి, అంతిమ గడియల్లో వుంది. ఇంట్లో తినుబడి వస్తువులు అవసానదశలో వున్నాయి. తనచేతిలోని డబ్బు ఆఖరిదశలో ఉంది. మూడోనాటి పగలుకూడా అంతిమదశలో ప్రవేశించింది. తనతల్లి సంధికాలంలో వుంది. "డాక్టరుగారూ!" అన్నాడు. అయ్యా, అని ఆయన కాలి ముందుపడ్డాడు. డాక్టరు వెంటనే ఏమనుకున్నాడో అప్పయ్యను లేవనెత్తి పద అన్నాడు. విచారరేఖలు ఇంటిలోనుండి ప్రసరిస్తూన్నాయి. వాళ్లు వెళ్లేసరికి డాక్టరు మౌనముద్రగా ఇంటికొచ్చేడు. రామి గొల్లుమంది. అప్పయ్య వెర్రిగా, శూన్యంగా ఆకాశంలోకి చూస్తున్నాడు. ఆకాశం చీలి పెద్ద శబ్దం అయింది. కావాలా కావాలా ? అంది ఆ శబ్దం. తాసీల్దారు కటాట్టహాసం, వికారవదనం తన్ను భయపెట్తున్నాయి. గట్టిగా పంకావాలా ? కావాలా ? అన్నాడు. ప్రతిధ్వని, పంకావాలా కావాలా ? అప్పయ్యని, వెక్కిరించి ఏడ్పించింది.